పేద విద్యార్థులకు అండగా నిలుస్తా

హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్ జంగలితు ప్రసన్నలక్ష్మికి రూ.29 వేల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

పటేల్‌కుంట చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ఉప్పల్, అక్టోబర్ 17: పేద, మధ్యతరగతి విద్యార్థులకు అండగా నిలుస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటును అందిస్తూ, ఉన్నత శిఖరాలకు చేరేలా చూస్తామన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని మల్లికార్జున్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న యాదమ్మ, ఈదయ్యల కుమార్తె నందిని ఎంబీబీఎస్‌లో ఉత్తమ ర్యాంకు సాధించారు. ఈ మేరకు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ద్వారా విద్యార్థి ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం విద్యార్థిని ఇంటికి వెళ్లి 5 సంవత్సరాలకు కావాల్సిన ఫీజును చెల్లిస్తామని భరోసా అందించారు. ఈ మేరకు ఏడాదికి సంబంధించిన ఫీజు చెక్కును వారికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను గుర్తించి, మరిన్ని సేవలు అందిస్తున్నామన్నారు. పేదింటి బిడ్డలకు అండగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్‌పార్టీ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీన్ ముదిరాజ్, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు,కాలనీవాసులు ఉన్నారు.

రామంతాపూర్: హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్‌కు చెందిన జంగ రవి కూతురు, రీతుప్రసన్నలక్ష్మి అరుంధతి మెడికల్ దుండిగల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. అయితే ఫీజు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆమె ఇంటికి వెళ్లి రూ.29 వేల చెక్కును వారికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి,మాజీ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బీవీచారి, సోమిరెడ్డి,మాజీ కౌన్సిలర్ కైలాస్‌పతిగౌడ్,సర్వాబాబుయాదవ్,సూరంశంకర్, కాలేరుజైనవీన్,తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో ఎమ్మెల్యే పర్యటన

నాచారంలోని పటేల్‌కుంట చెరువు ప్రాంతాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పటేల్‌కుంట చెరువు వద్ద నిర్మించిన సీవరేజీ డైవర్షన్ పైపులైన్ పనులను ఆయన పరిశీలించి, సమస్యలు తెలుసుకున్నారు. పనులు పూర్తిచేసి, తక్షణమే ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. చెరువుకు బండ్‌ను నిర్మించి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం గుర్రపు డెక్క తొలగింపు పనుల ఎఫ్‌టీసీ యంత్రాన్ని ప్రారంభించారు. చెరువు సమీపంలోని ప్రజలతో మాట్లాడారు. వారికి భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, ఇరిగేషన్ అధికారులు డీఈ నరేందర్, ఏఈఈ సుధీర్, నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి తల్లికి ఎమ్మెల్యే పరామర్శ

ఉప్పల్: నాచారానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు టేకులపల్లి రాంచందర్ తల్లి వజ్రమ్మ అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి గురువారం వారిని పరామర్శించి రాంచందర్ తల్లి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు, నేతల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కళా ఉత్సవ్ విజయవంతం

కళా ఉత్సవ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న డీఈఓ విజయకుమారి

ఘట్‌కేసర్,అక్టోబర్17: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఏదులాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల ఫైన్‌ఆర్ట్స్ పాఠశాలలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డాన్స్, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్,థియేటర్‌డ్రామా,విజువల్స్ ఆర్ట్స్ ,ట్రెడిషనల్,స్టోరీ టెల్లింగ్ వంటి వాటిలలో వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వాయిద్యం టి.రిశి పవన్ ఘట్‌కేసర్ గురుకుల్ పాఠశాల,డాన్స్ సాయి హర్షిత్ తూంకుంట జడ్పీ,వోకల్ భవిజ్ఞ బృందం9 ఘట్‌కేసర్),ట్రెడిషన్ స్టోరీటెల్లింగ్ వి. వింకట జశ్వంత్(ఘట్‌కేసర్)థియేటర్ ఆర్ట్స్ దీక్షిత మేడ్చెల్,విజువల్స్ ఆర్ట్స్ టి.శ్రీవాణి ఘట్‌కేసర్‌కు బహుమతులు లబించాయి. ఈ కార్యక్రమంలో ఏఎఓ రవీందర్ రాజు, ఎంఈవో శ్రీధర్, మండల నోడల్ అధికారి పాపిరెడ్డి,కాప్లెక్స్ ప్రిన్సిపాల్ రాములు, గురుకుల ప్రిన్సిపాల్ మధులత, వైస్ ప్రిన్సిపాల్ రాములు,ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

ఆకట్టుకుంటున్న కేఆర్‌సీ ఎగ్జిబిషన్

ఎగ్జిబిషన్‌లో ఆకుట్టుకుంటున్న ఆర్ఆర్ఆర్ నమూనా ముఖద్వారం

పీర్జాదిగూడ, అక్టోబర్ 17: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి ఉప్పల్ డిపో సమీపంలోని మైదానంలో కొన్ని రోజుల క్రితం ఏర్పాటు చేసిన కేఆర్‌సీ ఎగ్జిబిషన్ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. వివిధ రకాలైన షాపింగ్ మాల్స్‌తో ఈ ఎగ్జిబిషన్ సందడిగా మారింది. ముఖద్వారం ఆర్ఆర్ఆర్ థీమ్స్ సెట్టింగ్స్ నమూనాతో ఏర్పాటు చేయడంతో ఆహుతులను ఆకర్శిస్తుంది. చిన్నారులకు వివిధ రకాలైన ఆట వస్తువులను అందుబాటులో ఉంచారు. ఇందులో జాయింట్ వీల్, బ్రేక్‌డ్యాన్స్, సోలాంబో, డ్రాగన్ ట్రైన్, బోట్ రైడ్, బౌన్సర్, కొలంబస్, మెరిగో రౌండ్ లాంటివితో పాటు మహిళలకు జువెల్లరీ స్టాల్స్, రెడీమేడ్ స్టాల్స్, డ్రైఫ్రూట్ స్టాల్స్, ఆల్ వెరైటీ ఫుడ్స్ స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు నారాయణ తెలిపారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ కొసాగుతుందన్నారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌కు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలి

ఏఈ మధురిమకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్

మల్కాజిగిరి, అక్టోబర్ 17: అభివృద్ధి పనులను ప్రారంభించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ అన్నారు. గురువారం నెహ్రూనగర్, మారుతీనగర్, షఫీనగర్, సాధుల్లానగర్ కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు నిర్మాణ పనులను ప్రారంభించాలని ఏఈ మధురిమకు కార్పొరేటర్ గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే జోనల్ కమిషనర్ మూడు నెలల క్రితం విఘ్నేశ్వర కాలనీ, ద్వారకామాయి కాలనీ, గాయత్రీనగర్, ఆర్‌కేహెచ్ఎస్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించాలని కోరామని అన్నారు.

పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

ఉప్పల్, అక్టోబర్ 17 : నిజాం కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సతీష్ రాయికింది రచించిన 'తెలంగాణ రాష్ట్రం లో వివిధ నీటిపారుదల వనరుల ద్వారా వరిపం ట నిర్వాహణ' అనే పుస్తకావిష్కరణ గురువారం జరిగింది. ఈ సందర్భంగా కాచం రమేష్, ప్రొ.శివరాజ్, ప్రొ.ఇంద్రకాంత్ తదితరుల చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. రైతులు, నీటిపారుదల అంశాలపై పుస్తకాన్ని తీసుకువచ్చిన డా.సతీష్‌ను అభినందించారు.

ఉప్పల్‌లో బస్సులకు తిప్పలు

నగరంలో బస్సుల కొరతతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఉన్న బస్సులో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. గురువారం ఉప్పల్ ప్రాంతంలో ఆర్టీసీ బస్సుల్లో ఇలా ప్రమాదకరంగా మహిళలు సైతం ఫుట్‌బోర్డులో ప్రయాణించడం కలిపించింది.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

బోడుప్పల్: బోడుప్పల్ నగరపాలక సంస్థ 15వ డివిజన్ పరిధిలో మెడిస్టార్ దవాఖాన వైద్యుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బీఆర్ఎస్ నాయకులు సిగురురేణుకరవికుమార్ ప్రారంభించారు.

గుర్రపు డెక్కను వెంటనే తొలగించాలి

చిన్న రాయుడు చెరువులోని గుర్రపు డెక్కను తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 17: చెరువులోని గెర్రపు డెక్కను తొలగించి దాన్ని వెంటనే తరలించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఆనందరావు కాలనీలోని చిన్న రాయుడు చెరువులోని గుర్రపు డెక్కను తొలగింపు పనులను కార్పొరేటర్ గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్, రామారావు, హరిబాబు, శ్రీనివాస్, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పనులు పకడ్బందీగా నిర్వహించాలి

మల్కాజిగిరి డివిజన్ ఆర్‌కేనగర్ కాలనీలో రోడ్ల పక్కలో ఉన్న చెత్తను తొలగిస్తున్న సిబ్బందిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, అక్టోబర్ 17: పారిశుధ్యం పనులను పకడ్బందీగా నిర్వహించాలని కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. గురువారం ఆర్‌కేనగర్ కాలనీలో రోడ్ల పక్కలోని చెత్త, భవన వ్యర్థాల తొలగింపును గురువారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ రోడ్ల పక్కన చెత్తను వేయవద్దని, ఉదయాన్నే కాలనీలకు వచ్చే ఆటో ట్రాలీలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ మంజుల, ఏఈ నవీన్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, వసంత, గిరి, రమేష్, రవి, జయంతి పాల్గొన్నారు.

విద్యార్థులకు మంచి చెడులపై అవగాహన కల్పించాలి

నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతున్న పీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు.

శామీర్‌పేట, అక్టోబర్ 17: విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు సమాజంలో మంచి చెడులపై అవగాహన కల్పించి సమాజ మార్గ దర్శకులు ఉపాధ్యాయవృత్తిని నిర్వహించాలని పీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరాంరెడ్డి అన్నారు. డీఎస్‌సీ-2024 ద్వారా నియామకమైన శామీర్‌పేట, మూడుచింతల పల్లి మండలాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు గురువారం శామీర్‌పేట ఎంఆర్‌సీ వద్ద స్వాగతం పలికారు. ఎంప్లాయి ఐడీ, అప్లికేషన్స్ అందజేసి జిల్లా ఉపాధ్యాయుల తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు టి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి వెంకటరాంరెడ్డి, నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి:కార్పొరేటర్

ఐజీ కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీదేవి

ఉప్పల్, అక్టోబర్ 17 : చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని డివిజన్‌కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఐజీ కాలనీ, సెయింట్ జోసెఫ్ కాలనీ, నేతాజీ నగర్, మారుతీనగర్, వీఆర్ కాలనీ, విద్యమారుతినగర్, అంబేద్కర్‌నగర్, టీఎస్ కాలనీ, లోకమాత కాలనీ తదితర ప్రాంతాలలో ఆమె పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ పురుషోత్తంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధ్యాపకులు

ఉప్పల్,అక్టోబర్17: రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్‌గా నియమితులైన ప్రొ. ఇటికాల పురుషోత్తంను గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర అధ్యాపకులు కలిశారు. ఈమేరకు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.కె.వెంకటయ్య, డాక్టర్. రాయకింది సతీష్, డాక్టర్ దుబ్బ రంజిత్, డాక్టర్ కె. యుగంధర్, సోషయాలజి విభాగం అధ్యాపకులు డాక్టర్ జైభీమ్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్: వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలరు దేవరాజ్, నాయకులు నర్సింహారెడ్డి, మల్లేశ్‌గౌడ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకికి ఘన నివాళి

వాల్మీకి మహర్షి జయంతిని మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజవర్గాల పరిధిలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టరేట్‌లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

బోడ్పల్: వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటిస్తున్న మేయర్ అజయ్‌యాదవ్, కమిషనర్ రామలింగం

వరదనీటి కాలువ పనులు పరిశీలన

రామంతాపూర్‌లో వరదనీటి కాలువ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్,అక్టోబర్ 17 : రామంతాపూర్ డివిజన్ పరిధిలోని రాంశంకర్‌నగర్‌లో రూ.78 లక్షలతో చేపట్టిన వరదనీటి కాలువ పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డీఈ నాగమణి,వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ల నిర్లక్ష్యం..యువతి మృతి

కాప్రా, అక్టోబర్ 17: డాక్టర్ల నిర్లక్ష్యంతో ఓ ఇంజినీరింగ్ విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్‌కు చెందిన నిఖిత (22) సీబీఐటీ కాలేజీలో ఎంటెక్ ఇటీవలే పూర్తి చేసింది. బుధవారం ఆమెకు ఛాతీలో నొప్పి ఉందని చెప్పడంతో ఆమె కుటుంబసభ్యులు ఈసీఐఎల్‌లోని శ్రీకర హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. అక్కడ డాక్టర్లు ఆమెను పరీక్షించి అంతా బాగానే ఉంది చెప్పి అడ్మిట్ చేసుకున్నాడు. అనంతరం ఆరోగ్యశ్రీ మంజూరయ్యాక ట్రీట్‌మెంట్ మొదలు పెడతామని వైద్యులు చెప్పారు. గురువారం వాల్వ్ బ్లాక్ అయ్యాయని స్టంట్ వేయాలనిచెప్పారు. సాయంత్రం ఆమె పరిస్థితి విషమించిందని అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిందని వైద్యులు బంధువులకు తెలిపారు. దీంతో షాక్ తిన్న బంధువులు హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆరోపిస్తూ దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. అనంతరం వారు కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మేడ్చల్ కలెక్టరేట్ : కలెక్టరేట్‌లో వాల్మీకి జయంతిలో పాల్గొన్న వెనుకబడిన తరగతుల అభివృద్ధి సహాయ అధికారి రాజేశ్వర్, వాల్మీకి సంఘం నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్: దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద వాల్మీకి జయంతిలో పాల్గొన్న చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ నాగమణి

మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరణ

పదవీ బాధ్యతలు చేపట్టిన మేడ్చల్ మార్కెట్ కమిటీ వైర్మన్ నర్సింహులుయాదవ్, డైరెక్టర్లు

మేడ్చల్ రూరల్, అక్టోబర్ 17: మేడ్చల్ మార్కెట్ కమిటీగా చైర్మన్‌గా నియమితులైన నర్సింహులయాదవ్‌తో పాటు డైరెక్టర్లు గురువారం కండ్లకోయలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరితా వెంకటేష్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.